నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 19 జూన్ 2024 | పేజీలు 10

### రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం
# చిన్నారులను బడికి పంపించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మేజర్ న్యూస్ :**
రేపటి దేశ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిన్నారులను బడికి పంపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బడి బయట ఉన్న పిల్లలందరూ బడిలో చేరాలనే నిదాదంతో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం - 2009కి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి దేశ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం మన చిన్నారులను ఈ రోజు నుండే బడికి పంపుదాం, మన అమ్మాయిలను చదువుకోనిద్దాం, జీవితంలో ఎదగనిద్దామని సూచించారు. ప్రతి చిన్నారిని బడికి పంపించడంలో జిల్లా యంత్రాంగానికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం - 2009 సంబంధించి 6 సంవత్సరాల నుండి

మిగతా 2లో



### దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

## సత్యన్నకు
# ఘన స్వాగతం

### అడుగడుగునా పూలవర్షం... బాణసంచా, హారతులతో స్వాగతం

- యర్రాయపల్లి నుంచి ధర్మవరం పట్టణం వరకు జనమేజనం
- చేనేత విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన మంత్రి..
- హాజరైన మాజీ మంత్రి రాప్తాడు ఎంఎల్ఏ పరిటాల సునీత
- మంత్రిహోదాలో తొలిసారి ధర్మవరానికి వచ్చిన సత్యకుమార్

04 పేజీలో

**ధర్మవరం, మేజర్ న్యూస్ :**
వైద్య ఆరోగ్య, సంక్షేమం, వైద్యవిద్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్కు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మంగళవారం ఘన స్వాగతం పలికారు. మంత్రిగా బాధ్య తలు చేపట్టిన తరువాత టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీరాష్ట్ర ప్రదాన కార్యదర్శి చిలకం మధుసూ దన్రెడ్డిలతో కలిసి సత్యకుమార్ యాదవ్ తొలిసారిగా ఉదయం 11-45 గంటలకు ధర్మవరం నియోజక వర్గంకు వచ్చారు. ధర్మవరం నియోజకవర్గం పరిదిలోకి రాగానే పరిటాలశ్రీరామ్, చిలకంమధుసూదన్రెడ్డిలు మంత్రి సత్యకుమార్ యాదవ్ బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు.. అక్కడి నుంచి ఓపెన్టాప్ వాహనంలో ముగ్గురు కలిసి ర్యాలీగా వచ్చారు వీరి ర్యాలీ సాయంత్రం 6గంటల వరకు సాగిందంటే అబిమానుల కోలాహాలం ఏ స్థాయిలో ఉందో చెప్పకనే తెలుస్తోంది. యర్రాయపల్లి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ బత్తలపల్లికి చేరుకుంది. దారి మధ్యలో కూటమి శ్రేణులు బారీ గజమాలలతో సత్కరించారు. మరికొందరు పుష్పగుచ్ఛాలు అం దజేయగా మహిళలు హారతులుపట్టి స్వాగతం పలికారు. అదేవిధంగా కూటమి శ్రేణులు అడుగడుగునా బారీ ఎత్తున బాణాసంచాలు కాల్చి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. బతలవలికి రాగానే కేనో






# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి...

### ప్రతిచోట పచ్చదనం సంతరించుకోవాలి

### రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక సంఘం, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్**
మొక్కలు నాటే మంచి తరుణం వానా కాలమేనని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, ప్రతిచోట పచ్చదనం సంతరించుకునేలా మనం మనందరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలో ముందుకు తీసుకుపోవాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక సంఘం, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కౌకుంట్ల

మిగతా 03



## చిన్నారుల ఆరోగ్య లోపాలను త్వరితగతిన గుర్తించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

04






## గుమ్మనూరు జయరాంకు ఘన సత్కారం



**పామిడి, మేజర్ న్యూస్ :** గుంతకల్లు శాసనసభ్యులు, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంను మంగళవారం మాజీ ఎంపీపీ ఆంజనేయులుగౌడ్ కుమారుడు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కిరణ్ గౌడ్ ఘనంగా సత్కరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా గుంతకల్లు నియోజకవర్గంలో విజయకేతనం ఎగురవేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు. అనంతరం శాలువా కప్పి, పూలమాల వేసి సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, నార్త్ కెనాల్ ఎద్దులపల్లి డిస్ట్రిబ్యూటరీ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత శుభాకాంక్షలు





**కౌకుంట్లలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసిన సునీత**

**ధర్మవరంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ఘన స్వాగతం**

**పరిటాల సునీతను ఆప్యాయంగా పలుకరించిన మంత్రులు**

**జిల్లా ఎమ్మెల్యేలకు కీలక శాఖలు రావడం సంతోషంగా ఉంది**

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలకు కీలకమైన శాఖలు రావడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లాకు వచ్చిన పయ్యావుల కేశవ్ ను, అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా జిల్లాకు వచ్చిన సత్యకుమార్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని మంత్రి నివాసంలో పయ్యావుల కేశవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పదవి రావడం పట్ల అభినందనలు తెలియజేశారు. పయ్యావుల కేశవ్ గారు మంత్రి కావడం సంతోషంగా ఉందని.. ఆయన జిల్లాకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి జిల్లాకు వచ్చిన సత్యకుమార్ కు పరిటాల సునీత ఘనస్వాగతం పలికారు. సత్యకుమార్, పరిటాల శ్రీరామ్ ఇతర ఎమ్మెల్యేలతో కలసి అనంతపురం నుంచి ధర్మవరం వరకు భారీ ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపు ధర్మవరం చేరుకున్న తర్వాత పరిటాల సునీత అక్కడికి వెళ్లి దుర్గమ్మ దేవస్థానం దగ్గర సత్యకుమార్ కు స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ దేవస్థానంలో జరిగిన పూజా కార్యక్రమాలలో సత్యకుమార్, పరిటాల శ్రీరామ్ గార్లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు కీలక శాఖలు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ముగ్గురు మంత్రులు వారి వారి శాఖలను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. వారు జిల్లాకు కూడా మెరుగైన సేవలందిస్తారని సునీత అన్నారు.

### ఎంపిడిఓ రామ్‌కుమార్‌కు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలను అందజేసిన టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండల పరిషత్ కార్యాలయానికి టిడిపి సీనియర్ నాయకులు నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ ఫోటోలను ఎంపిడిఓ రాంకుమార్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ఎంపిటిసిలు కొండప్ప, నాగరాజ్ స్వామి, వార్డు సభ్యుడు చౌడప్ప, వైస్ ఎంపిపి బయప్ప కుమారుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బహుళ ప్రయోజన విస్తరణ (ఎంపీఈవోలు) సిబ్బందిని...**

## శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రికి వినతి పత్రం అందించిన ఎంపీఈవోలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత తెదేపా పాలనలో డీఎస్సీ ద్వారా నియమింపబడిన బహుళ ప్రయోజన విస్తరణ అధికారులుగా తాము చులకన భావనతో, చాలీచాలని వేతనాలతో జీవనాన్ని సాగిస్తున్నామని, మమ్మల్ని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపీఈవో లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కోరారు. మంగళవారం ఎంపీఈవో ఉరవకొండ డివిజన్ సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలో ని పెద్ద కౌకుంట్ల లోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వగృహంలో ఆయనను కలిశారు. రాష్ట్ర మంత్రి కేశవ్ పుష్పగుచ్ఛం అందించే శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీఈఓ ఉరవకొండ డివిజన్ అధ్యక్షుడు బి. గంగన్న మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనలో నియమితులైన ఎంపీఈవోలు గత పదేళ్ల కాలంగా చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వ ఎంపీఈఓ లను టిడిపి సానుభూతి ఉద్యోగులుగా భావించి తమ పట్ల చులకన భావన ప్రదర్శిస్తున్నట్లు గుర్తు చేశారు. కేవలం తెదేపా హయాంలో నియమించినారాన్న కారణంతో సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదని వాపోయారు. అదేవిధంగా అనంతపురం జిల్లా నుంచి చిత్తూరు జిల్లాలోని రైతు భరోసా కేంద్రాలకు ఓడి బేసిస్ మీద బదిలీ చేసి చాలామందిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం రూ. 12,000వేల గౌరవ వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఓడి బేసిస్ రద్దుచేసి తమను సొంత జిల్లా అనంతపురానికి తిరిగి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గత చంద్రబాబు పాలనలో చంద్రన్న రైతు క్షేత్రాలు, పొలం పిలుస్తోంది, పంట సంజీవిని, వ్యవసాయ యాంత్రీకరణ, ఎరువులు, పురుగు మందులు, సూక్ష్మ బిందు సేద్యం లాంటి కార్యక్రమాల్లో రైతులకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్న తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని కోరారు. సంబంధిత వినతి పత్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు బోలికొండ, కోశాధికారి నాగరాజు, ఎంపీఈవోలు శివ లత, ప్రమీల, మోహన్ నాయక్, జీవన్, వేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం చిన్నారులను బడికి పంపించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను కల్పించాలని, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులందరిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలు జరిగే సమయంలో వివాహం జరగకుండా అడ్డుకున్న తర్వాత సంబంధిత పిల్లలు, ప్రస్తుతం నిర్వహిస్తున్న చైల్డ్ లేబర్ రెస్క్ డ్రైవ్‌లో బాల కార్మికులుగా గుర్తించిన పిల్లలను తిరిగి లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు బాల కార్మికులను విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సంబంధిత బాలలను తిరిగి స్కూల్లో చేర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ఎన్ శ్రీదేవి, బాలల పరిరక్షణ సమితి అధికారి మంజునాథ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ (1098) కృష్ణమాచారి, డిసిపియు సిబ్బంది వెంకట్ కుమార్, డిఇఓ నాగరాజు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసిన కనేకల్ బిజెపి నాయకులు



**కనేకల్, మేజర్ న్యూస్ :** ధర్మవరం శాసనసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారిగా అనంతపురం నగరానికి విచ్చేసిన సందర్భంగా కనేకల్‌కు చెందిన బిజేపి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. బిజేపి అనంతపురం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు, మరియు పార్లమెంట్ కన్వీనర్ కనం పల్లి చిరంజీవి రెడ్డితో కలిసి జిల్లాలో బిజేపి పార్టీ అస్థితిగతులు బిజేపి పార్టీ జిల్లాలో అభివృద్ధికి తీసుకవోవాల్సిన ప్రణాళికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల సీనియర్ నాయకులు గుమ్మడి సత్యనారాయణ రెడ్డి, ఎర్రసామి రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు మాల్యం విజయ్‌కుమార్, కనేకల్ మండల బిజేపి అధ్యక్షుడు మల్లయ్య చౌదరి, జక్కల వాడికి వన్నూరుస్వామి, ఆదిగానిపల్లి తిప్పారెడ్డి మరియు తిప్పేస్వామి, గనిగేర లాయర్ గోపాల్‌రావు, రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు అరుణమ్మ మరియు బిజేపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా సాగిన మినీ సబ్ జూనియర్స్ చాంపియన్‌షిప్

**- అనంతలో ముగిసిన 4 వ సౌత్ జోన్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు... - అండర్ 14 బాలురు, బాలికల విభాగంలో విజేతలు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని నీలం సంజీవరెడ్డి స్టేడియం పిటిసి లో మూడు రోజుల పాటు 4 వ సౌత్ జోన్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. అండర్ 14 బాలురు , బాలికల విభాగంలో జరిగిన మినీ సబ్ జూనియర్స్ చాంపియన్షిప్ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలను తిలకించేందుకు అనంత నుండి మాత్రమే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీగా తరలివచ్చి క్రీడలను ఆసక్తిగా తిలకించారు. ఈ క్రీడా పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ బాలికల జట్టు విశేష ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా ద్వితీయ స్థానంలో తమిళనాడు, తృతీయ స్థానంలో కర్ణాటక జట్టు నిలిచాయి. ఇక బాలుర విభాగంలో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. బాలుర టెన్నిస్ బాల్ క్రికెట్ విభాగంలో మొదటి స్థానం తమిళనాడు జట్టు దక్కించుకుంది. ద్వితీయ స్థానాన్ని కర్ణాటక, తృతీయ స్థానాన్ని పాండిచ్చేరి, కేరళ జట్లు సొంతం చేసుకున్నాయి. క్రీడల ముగింపు సమావేశానికి ప్రముఖులు హాజరై విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రధాన కార్యదర్శి రంభ ప్రసాద్, అనంతపురం జిల్లా టెన్ని స్ బాల్ క్రికెట్ కార్యదర్శి చందన్ అన్వర్ భాష, వైస్ ప్రెసిడెంట్ మహేష్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. కాగా ఆంధ్రప్రదేశ్ బాలికల విభాగంలో పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారిణి లు జెస్సికా, శ్రీవిద్య, నవ్య, రజియాబి, జసికలకు వారు చూపిన ప్రతిభా పాటవాలకు ప్రత్యేక అభినందనలు దక్కాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు అనంతలో పాల్గొని క్రీడాభిమానులను అలరించడం, కార్యక్రమం విజయవంతం కావడం హర్షణీయం అని నిర్వాహకులు వ్యాఖ్యానించారు.

## ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి విలేకరులకు తెలిపారు. జూనియర్ కళాశాలలో ఎంపిసి, బైపిసి, హెచ్ఈసి, సీఈసి గ్రూపులలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సప్లిమెంట్ పరీక్షల్లో 36మంది విద్యార్థులకు పరీక్ష రాయగా 36మంది ఉత్తీర్ణత సాధించి 100శాతం ఉత్తీర్ణత పొందినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి...

▸▸ మొదటి పేజీ తరువాయి

గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా అంతట పచ్చదనం పరుచుకునేలా మొక్కల పెంపకం సాగాలని సూచించారు. జపనీస్ టెక్నిక్ అయిన మియావాకి సైంటిఫిక్ పద్దతిలో వివిధ నమూనాలలో మొక్కలు నాటడం చేపట్టాలన్నారు. జిల్లా అంతట విస్తృతంగా మొక్కల పెంపకం జరగాలి, ప్రతి ఒక్కరు ఇళ్ల వద్ద మొక్కలు నాటి వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి వినీత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణ, మెగా ప్లాంటేషన్ కార్యక్రమాలు, కళ్యాణదుర్గం, రాయదుర్గంలోని నగరవనాల అభివృద్ధి గురించి వివరించారు. మియావాకి పద్దతిలో చెట్లు నాటే విధానం మొదట జపాన్‌లో అభివృద్ధి చేయబడినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, అటవీ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో
## మలేరియా వ్యతిరేక మాసోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక కేజీబీవీ పాటశాల మరియు బీసి హస్టల్ నందు మంగళవారం మలేరియా వ్యతిరేక మహెూత్సవ కార్యక్రమం డాక్టర్ కార్తీక్ రెడ్డి, డా ప్రియాంక, మలేరియా శాఖ అధికారి తిరుపాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ ముందు జాగ్రత్త వహిద్దాం దోమల నుండి కాపాడుకుందామన్నారు. మలేరియా వ్యాధి లక్షణలు : చలి వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరము, తలనొప్పి వళ్లు నొప్పులు, వికారం వాంతులు లక్షణాలు దోమకాటు తరువాత సాధారణంగా 10, 15 రోజుల తర్వాత లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధి చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు ప్రమాదకరమైనది. మలేరియా వ్యాప్తి : ప్లాస్మోడియం పరాన్న జీవుల వల్ల (పారా ఫైట్స్) మలేరియా వస్తుంది. పరాన్న జీవుల సోకిన ఆడ ఎనాపిలిస్ దోమకాటు ద్వారా ప్రజలకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. దోమ కాటు లేనిది మలేరియా రాదు వర్షాకాలంలో దోమల వలన ఎక్కువగా మలేరియా వస్తుంది. మలేరియా చికిత్స : ప్లాస్మోడియం వైవాక్స్ మలేరియాకు క్లోరోక్విన్ మరియు పైమా క్వీన్ మాత్రలతో చికిత్స చేయబడును. నివారణ చర్యలు : ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి దోమల బారిన పడకుండా దోమతెరలు వాడటం మరియు ఇంటి కిటికీలకు తలుపులకు జాలీలు బిగించుకోవాలి అని విద్యార్థులకు తెలిపారు. అనంతరం హాస్టల్లో మాలితీయన్ స్ప్రే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, ఏఎఎన్ఎం రాధమ్మ, విద్యార్థినులు తదితరుల పాల్గొన్నారు.

### మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మండల జనసేన, బిజెపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌ను మండల జనసేన, బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి తరపున భారతీయ జనతా పార్టీ అభ్యర్తిగా ధర్మవరం నియోజకవర్గం నుండి పోటీలో గెలిచి వైద్యారోగ్య శాఖమంత్రిగా జిల్లాకు రావడంతో మండల జనసేన, బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండల జనసేన పార్టీ అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, బిజెపి మండల అధ్యక్షులు వన్నూరుస్వామి, బిజెపి నాయకులు హరినాథ్ గుప్త, కోణంకి ఎర్రిస్వామి, సుంకన్న, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటలో విత్తనశుద్ధి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల నందు ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వ సబ్సిడీ పథకం ద్వారా 3750మంది రైతులకు 3570క్వింటాళ్ల వేరుశనగ విత్తనమును పంపిణీ చేయడం జరిగింది. మండలంలో ప్రస్తుతం రైతులు వేరుశనగ విత్తన వేసుకోవడానికి సన్నాహాలు చేయడం జరుగుతున్నది. వేరుశనగ వేసే రైతులు విత్తనశుద్ధి ఖచ్చితముగా చేసుకోవాలని ఇందుకు గాను పెన్ఫ్లూఫెన్ 13.28% ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 13.28% 1ఎంఎల్ /కేజీ విత్తనానికి లేదా మ్యాంకొజెబ్ 50%+కార్బెండిజం 25% 3జిఆర్/కేజీ విత్తనానికి కలిపి విత్తుకోవాలని, పంటలను తెగుళ్లు పురుగుల బారి నుండి రక్షించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సూచించడం జరిగింది.



## ఎంపీఆర్ డ్యాంను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో ని పెనకచెర్ల డ్యాం ను శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ముంటిమడుగు కేశవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో డ్యాం కు సంబంధించిన 1,2, 13,14 రేడియల్ గేట్లు దెబ్బతిన్నాయి.గేట్లకు సంబంధించిన విద్యుత్ సరఫరా లేదు.జనరేటరు ఏర్పాటు చేశారు,ఇది కూడా మరమ్మతులు కు గురైంది.అంతేకాకుండా నార్త్,సౌత్ కెనాల్ కాలువలకు సంబంధించిన గేట్లు ఎక్కడికక్కడ పని చేయకుండా చిలిమిపట్టి ఉన్నాయి.ఈ గేట్లు ద్వారా కాలువలకు నీటిని వదలడం జరుగుతుంది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే అధికారులు మిడ్ పెన్నారు పెనకచెర్ల డ్యామ్ కు సంబంధించి రూ.5.3 కోట్లు అంచనా తో అధికారులు నివేదిక అందించిన కూడా వైసీపీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు.

వచ్చే వర్షా కాలం లోపు తక్షణ మరమ్మతులు కు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధించిన అధికారులను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆదేశించారు. పూర్తిగా పునరుద్ధరణ పనులు కొరకు సంబంధించిన మంత్రి దృష్టికి తీసుకెళ్లి,పరిష్కరింప చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణ రెడ్డి , ఎ. డబ్ల్యు.ఇ. సురేంద్ర , ఆవుల కృష్ణయ్య, గాండ్లల విశాలాక్షి, గేట్ కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ పాండు, ఇల్లూరు రామాంజనేయులు బాలకృష్ణ, సుంక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బడి పిల్లలకు
## సీజనల్ వ్యాధులపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి వ్యాధులు దోమల వల్ల వ్యాప్తి చెందుతాయని, దోమల నియంత్రణకు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బంది బడి పిల్లలకు తెలిపారు. నియోజకవర్గంలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బడి పిల్లలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ, పైలేరియా, చికెన్ గునియా లాంటి కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటి నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. విష జ్వరాలు సోకకుండా ప్రజలను అప్రమత్తం చేసి వారిలో అవగాహన పెంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూర్ రెండో మండల విద్యాశాఖ అధికారి తిమ్మప్ప, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ నాగశంకర్, ఉపాధ్యాయులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో ఉచిత కంటి ఆపరేషన్
## మెగా వైద్య శిబిరం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఈ నెల 20వ తేదీ గురువారం శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు ఉచిత కంటి ఆపరేషన్ మెగా వైద్య శిబిరంను ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం వారిచే నిర్వహించబడునని తెలిపారు. 1. కంటిలో శుక్లములు ఉన్నవారికి పరీక్షలు ఆపరేషన్లు పేదవారికి పూర్తిగా ఉచిత ఆరోగ్య సేవా కార్యక్రమం, 2. శిబిరంలో కంటి ఆపరేషన్లు అర్హులైన వారికి అదే రోజు లేదా మరుసటి రోజు వాసవి క్లబ్ వారి సహకారంతో బెంగళూరుకు తీసుకెళ్లి శంకర్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తారని, 3. కంటి నిపుణుల సహాయంతో కళ్ళలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడును ఆపరేషన్ కొరకు వెళ్లిన వారికి బెంగళూరులో భోజనం వసతి మరియు ఇతర సౌకర్యంలు ఉచితంగా కల్పిస్తారన్నారు. కంటి ఆపరేషన్ లు మా శిబిరంలో చేయించుకున్న వారికి కంటి అద్దంలు ఉచితంగా ఇవ్వబడును. శివరమునకు వచ్చువారు తలస్నానం చేసి శుభ్రమైన బట్టలు ధరించి రావలెను కంటి ఆపరేషన్ చేయించుకొని వచ్చిన వారు ఉచితంగా మరలా వారికి సూచించిన తేదీ కి వచ్చి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ప్రతి ఒక్కరూ మీ వారి ఫోన్ నెంబరు, రెండు రేషన్ కార్డు లేదా రెండు ఓటర్ కార్డ్, రెండు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. కావున మండలంలోని కంటి సమస్యలు ఉన్నవారు గురువారం బెలుగుప్ప గ్రామంలో శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు ఉదయం 8గంటలకు రావాల్సిందిగా వాసవి ఆర్య సంఘం వారు తెలపడం జరిగింది.



## పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ పంచాయతీ పరిధిలోని పట్టణ ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వేయరాదని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అలా కాదని నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో పారిశుద్య సిబ్బంది పట్టణంలోని అపరిశుభ్రత నెలకొన్న పలు పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. అపరిశుభ్రతకు చోటు చేసుకున్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, పొడి సున్నం చల్లించారు. పట్టణంలోని తాగునీటి వనరులలో క్లోరినేషన్ చేయించారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీ, డ్రైవర్ కాలనీ, పాతపేట తదితర మురికి నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో మలాథిన, అబ్బెట్ క్రిమిసంహారిక మందులను పిచికారి చేయించారు. స్థానిక ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణకు క్రిమిసంహారక మందులు స్ప్రేయింగ్ చేయించారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకుడు
## జయచంద్ర జన్మదిన వేడుకలు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు జిఎన్ జయ చంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఏవి రమణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. జనసేన పార్టీ నాయకుడు జయచంద్ర జన్మదిన సందర్భంగా 150మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా జర్నలిస్టులకు కూడా వస్త్రాలు పంపిణీ చేశారు. మండలంలోని జనసేన పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి జయచంద్రకు 44వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# సత్యన్నకు ఘనస్వాగతం

▸▸ మొదటి పేజీ తరువాయి

గజమాలతో సత్కరించారు. అదేవిదంగా పోటమర్రి, వేల్పుమడుగు, గొట్లూరు, మార్కెట్యార్డ్ వద్ద, మున్సిపల్ కార్యాలయం వద్ద కూడా బారీగజమాలలతోపాటు బాణాసంచాలు కాల్చారు. మరికొందరు యువకులు డ్యాన్సు చేస్తూ కర్రసాము ఆడుతూ కీలుగుర్రాల వాళ్లు చేసిన నృత్యం పలువురిని ఆకర్షింపచేశారు. డీజేలతో పట్టణమంత దద్దరిం చారు.అనంతరం కదిరి గేటుకుచేరుకుని చేనేత విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడి నుండి దిమ్మెలసెంటర్, తేరుబజారు మీదుగా దుర్గమ్మ ఆలయానికి చేరుకుకున్నారు. దుర్గమ్మ దేవాలయంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చక్రవర్తి థియోటర్ వద్ద సందాబ్రదర్స్ సందారాఘువ, సంధారవి, జింకాబ్రదర్స్ జింకానాగభూషణ, జింకాగిరి జింకాపురుషోత్తం, పాళ్లెం ప్రసాద్లు మంత్రి సత్యకుమార్ యాదవ్కు బారీ గజమాల వేసిన ఆనంతరం ఏర్పాటుచేసిన కేక్ను మంత్రికట్ చేశారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయిం చారు. ఆక్కడి నుంచి కళాజ్యోతికి చేరుకుని అంబేద్కర్విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడి నుండి దుర్గానగర్ ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వాస్పత్రి ఆవరణంలో మొక్కలు నాటారు.

### ధర్మవరం నేలకుసాష్టాంగా నమస్కారం..

మంత్రి సత్యకుమార్ యాదవ్.. పరిటాలశ్రీరామ్, చిలకంమధుసూదన్రెడ్డిల ర్యాలీ ధర్మవరంలోని కదిరిగేటు వద్దగల చేనేత విగ్రహం వద్దకు చేరుకోగానే సత్యకుమార్ యాదవ్ నేలపై సాష్టాంగ నమస్కారం చేసి మట్టిని అతుక్కుని అదే మట్టినితీసుకుని నుదిటిపై పెట్టుకుని ధర్మవరం పట్ల తనకున్న అబిమానాన్ని చాటుకున్నారు. దీంతో అక్కడున్న అబిమానులు, కూటమిశ్రేణులు ఆయన చేనేతలపట్ల ఉన్న మమకారాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది.





## చిన్నారుల ఆరోగ్య లోపాలను
# త్వరితగతిన గుర్తించండి

**ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం- త్వరిత చికిత్స కేంద్రం ప్రోగ్రాంలో భాగంగా ఆటిస్టిక్ ప్రైడ్ డే కార్యక్రమం నిర్వహణ : జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వారి ఆదేశానుసారం మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.కె.యస్.యస్. వెంకటేశ్వరరావు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబీ.దేవి ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థయ కార్యక్రమం- తరిత చికిత్స కేంద్రం ప్రోగ్రాంలో భాగంగా ఆటిష్టిక్ ప్రైడ్ డే కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మానసిక పరిపక్వత లోపం కలిగిన పిల్లల కోసం జిల్లాత్వరిత చికిత్సా కేంద్రంలో అనేక విభాగాలుగా పుట్టుక తో లోపం ఉన్న పిల్లలందరికీ చికిత్సలు అందిస్తూ ఎంతో మంది పిల్లలను సాధారణ పిల్లలుగా తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామానికి తెలియాలన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్య రావ్ మాట్లాడుతూ ఆటిజం పిల్లలకు తల్లిదండ్రులు సరైన శ్రద్ధ తీసుకొని ఎక్కువ సమయము పిల్లలతో పిల్లలకు కేటాయించాలన్నారు. పిల్లలకు ఇష్టమైన క్రీడల పట్ల మరియు విద్య పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ప్రోత్సహించాలని, తద్వారా పిల్లలు మానసికంగా శారీరకంగా మంచి ఎదుగుదల కనపరుస్తారన్నారు. ఎంతోమంది ఆటిజం పిల్లలు నేడు మానసిక పరిపక్వత చెంది సమాజంలో భాగస్వాములై అన్ని రంగాలలో ముందుకెళ్తున్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి మేడం మాట్లాడుతూ డీఈఐసి సిబ్బంది పుట్టుకతో లోపంతో వచ్చు అనేక మంది పిల్లలకు మెడికల్ చికిత్సలు, థెరపీ మరియు శస్త్ర చికిత్సలు అవసరమైన పరికరాలు ఆట వస్తువులు ఇచ్చి అనేక మంది పిల్లలకు మంచి సర్వీసెస్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుండె, కన్ను, ముక్కు, చెవి, నోరు లోపంతో పుట్టిన పిల్లలకు శస్త్ర చికిత్సలు మరియు వినికిడి పరికరాలు పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే అవసరమైన పిల్లలకు ఎంఆర్ కిట్స్, ఉచితంగా ఇవ్వడం జరిగినదన్నారు.

సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైకియాట్రి ఈఎన్టి పీడియాట్రిక్ సర్జరీ తదితర విభాగాలతో కలిసి డిఈఐసి సిబ్బంది ఈ ఆటిజం పిల్లలకు చికిత్సలు అందించడం చాలా గర్వకారణం అన్నారు. మొత్తం 2017 జూలై నెల నుంచి 2024 జూన్ వరకు మొత్తం 949 న్యూ కేసులు చికిత్సలు పొందుతున్నారు, అందులో ఇప్పటివరకు 548 మంది పిల్లలు ఆటిజం నుంచి బిహేవియర్ మోడిఫికేషన్ థెరపీ ద్వారా రికవరీ అయ్యారన్నారు. మిగతా పిల్లలు ఫాలో అప్ ట్రీట్మెంట్ లో ఉన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి మాట్లాడుతూ ఆటిజం పిల్లలను తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి తగిన విద్యాబుద్ధులు నేర్పించాలని మరియు జిల్లాలోని ప్రతి పుట్టుకతో వచ్చు లోపాలు గల పిల్లలందరూ త్వరితంగా డిఇ ఐసి సెంటర్ కి వచ్చి చికిత్స తీసుకొని రికవరీ కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు డా.పద్మజ, హేమలత, సునిత మరియు చిన్న పిల్లల వైద్యులు డా. రవికుమార్, మానసిక వైద్య విభాగం ఆచార్యులు డా. వైద్యనాథ్, శస్త్ర చికిత్స విభాగము ఆచార్యులు డాక్టర్ రామస్వామి నాయక్, జిజిహెచ్ సిబ్బంది మరియు డీఈఐసి జిల్లా మేనేజర్ రజిత, పీడియాట్రీషియన్ శ్రీవిద్య, క్లినికల్ సైకాలజిస్ట్ సుందర రావు, స్పీచ్ తెరపిస్ట్ గీత ఆప్టోమెట్రీస్ట్ జ్ఞాన ప్రసన్న స్పెషల్ ఎడ్యుకేటర్ చంద్రకళ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు
# అండగా ఉంటాం

**రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ బాబుకు మంత్రి కేశవ్ హామీ**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగిస్తామంటూ ఏపీ ఆర్థిక వాణిజ్య పనుల శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు . గురువారం మంత్రి స్వగృహం నందు ఆర్థిక వాణిజ్య పనుల శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భవనారి వెంకటేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా ఆ విభాగంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా మంత్రి దృష్టికి అధ్యక్షుడు తీసుకెళ్లాడు. అందుకు సైతం మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అసెంబ్లీ సమావేశాల అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చించి తగిన పరిష్కారం మార్గం చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది.







## సత్యన్న.. మా ఆసుపత్రుల
# వైపు చూడండి..

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి వినతి**

**జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రికి దగ్గుపాటి ఘన స్వాగతం**

**పూల వర్షం కురిపిస్తూ నగరంలో భారీ ప్రదర్శన..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సత్యకుమార్ అన్న.. అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రితో పాటు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రుల వైపు ఒకసారి చూడాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి జిల్లాకు వచ్చిన సత్యకుమార్ కి ఎమ్మెల్యే దగ్గుపాటి ఘన స్వాగతం పలికారు. వేలాది మంది కార్యకర్తలు, నాయకులతో భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. వాహనంలో సత్యకుమార్ తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఉండగా.. కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. నగరంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి ఇంటి వద్ద నుంచి అనంతపురం శివారులోని పంగల్ రోడ్డు వరకు ఈ ప్రదర్శన సాగింది. ఈసందర్భంగా దగ్గుపాటిని సత్యకుమార్ ఆప్యాయంగా పలుకరించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేకి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాకి అంతా పెద్ద దిక్కుగా ఉన్న సర్వజనాసుపత్రి, సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక్కడున్న సమస్యలపై ఒకసారి సమీక్ష నిర్వహిస్తే బాగుంటుందని ఆయన కోరారు. అన్ని అంశాలపై త్వరలోనే దృష్టి పెడుతామని..ఈ సందర్భంగా దగ్గుపాటికి సత్యకుమార్ హామీ ఇచ్చారు.





## పరిటాల సునీతమ్మను కలిసిన అధికారులు

**అనంతపురం మేజర్ న్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను అధికార యంత్రాంగం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల ఆమె రాప్తాడు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో నగరంలోని ఆమె కార్యాలయంలో కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ డిఎస్పి శివారెడ్డి, ఇటుకలపల్లి సిఐ నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సీఎం చంద్రబాబు నిర్ణయం శుభపరిణామం...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రిగా తన ఫోటోతోపాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఉంచాలని సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం శుభ పరిణామమని జనసేన నాయకుడు బళ్లారి అనిల్ కుమార్ అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు తనతో సమాన హోదా కల్పించాలని అధికారులను ఆదేశించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బళ్లారి అనిల్ పేర్కొన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన డీఎంఅండ్ హెచ్ఓ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో . వై .సత్యకుమార్ యాదవ్ ఆరోగ్య ,వైద్య విద్య , సంక్షేమ శాఖ మంత్రి వర్యులుగా పదవి బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిగా అనంతపురము జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఈ బి .దేవి సిబ్బంది గౌరవ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .

## మంత్రి లోకేష్‌ను సన్మానించిన సామకోటి ఆదినారాయణ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మానవనుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా కురుబ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం అమరావతిలోని ఉండవల్లి లోకేష్ నివాసం లో మంత్రిని మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి సత్యసాయి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంగళగిరిలో గత 39 ఏళ్ల తరువాత మొదటిసారిగా అక్కడ టిడిపి గెలిచి లోకేష్ బాబు చరిత్ర సృష్టించారని కొనియాడారు. యువగళం రథసారథిగా రాష్ట్రమంతా లోకేష్ చేసిన పాదయాత్ర వృధాగా పోలేదన్నారు. ఈ పాదయాత్ర ప్రజలను చైతన్య పరిచే విధంగా రాష్ట్రంలో గతంలో రాక్షస అరాచక పాలనను లోకేష్ ఎండగట్టారన్నారు. నియంత పాలనను ప్రజలు సహించలేక కూటమి అభ్యర్థులకు ఘన విజయం అందించారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా నాయకులు బసినేపల్లి పార్థసారథి, బెల్లం తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

### – చీడ పీడలపై రైతులకు సూచనలు

కూడేరు, మేజర్ న్యూస్ : వ్యవసాయ పనులు ముమ్మరం కావడంతో మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇప్పేరు, అంతర గంగా, కమ్మూరు గ్రామాల్లో 2024 ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ సాగుచేసిన పొలాలను ఆర్బికే సిబ్బంది రైతులతో కలిసి సందర్శించారు. ఈ సమయంలో పంటకు సోకే చీడ పీడల గురించి ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు సకాలంలో విత్తన శుద్ధి చేస్తే 30 రోజుల వరకు కొన్ని రకాల చీరలు తెగుళ్ల ప్రధాన పంటకు ఆశించవని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉంటారని రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓ శైలజ ఎంపీఈఓ శ్రీలత ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు.



# ప్రాజెక్టుల భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి..

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం మేజర్ న్యూస్: జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులు, ఏపీఐఐసీ, సోలార్ ప్రాజెక్టులు, పవర్ గ్రిడ్, ఎంఐజి లేఅవుట్స్, రైల్వే, సాంఘిక సంక్షేమ శాఖల భవనాలకు భూసేకరణ మరియు కేటాయింపు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా ప్రాజెక్టులకు ప్రాధాన్యతగా భూ సేకరణ చేపట్టాలన్నారు. ప్రతి ప్రాజెక్టులలో భూసేకరణ మరియు భూ కేటాయింపు, వాటిలో నిర్వహించే పనుల్లో ప్రతి వారం పురోగతి చూపించాలని ఆదేశించారు. ఈ విషయమై ప్రతివారం సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, భూసేకరణ మరియు భూ కేటాయింపు, పనుల్లో పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో రోజువారిగా పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులు సమీక్ష నిర్వహించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, ఆర్డీవోలు జి.వెంకటేష్, రాణి సుష్మిత, ఎన్హెచ్ఎఐ పీడి తరుణ్ కుమార్, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా సమస్యలను పరిష్కరించాలి**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చే సమస్యలను త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) ద్వారా వచ్చే సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు అంతా ఫైల్స్ ను ఈ ఆఫీస్ ద్వారానే పంపించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన కలెక్టర్, ఎస్పీ

ధర్మవరం మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ను మంగళవారం సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డిలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పదవి చేపట్టిన తర్వాత సత్య కుమార్ యాదవ్ మొదటిసారిగా మంగళవారం ధర్మవరం పట్టణానికి ర్యాలీగా విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు సాయంత్రం





కలెక్టర్ అరుణ్ బాబు జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘనస్వాగతం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలి సారి జిల్లా కేంద్రానికి విచ్చేసిన సత్యకుమర్ యాదవ్‌కు మంగళవారం నగరంలో ఎస్సీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శాంతకుమర్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందచేసి శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బైక్ రిపేరిలో నైపుణ్య శిక్షణ.. ఉపాధి అవకాశాలు

### – ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏఎఫ్ఎ కాలేజి సెంటర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు బైక్ రిపేర్‌లో నైపుణ్య శిక్షణ అందించడంతోపాటు ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. వారికి శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తామని తెలిపారు. టూ వీలర్ మెకానిజమ్ (బైక్ రిపేరీ) కోర్సు నందు అధిక నాణ్యత గల సాంకేతికత, సౌకర్యాలతో శిక్షణ ఇవ్వబడుతుంది. టూ వీలర్ మెకానిజమ్ (బైక్ రిపేరీ) శిక్షణతో పాటు ప్రతి విద్యార్థికి కస్టమర్లతో వ్యవహరించడం, ఇంగ్లీష్ నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం యందు శిక్షణ ఇవ్వబడుతుంది. వారికి 45రోజులపాటు అత్యుత్తమ శిక్షణ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలన్నారు. 5వ తరగతి పాస్ / ఫెయిల్ నుండి 10 వ తరగతి పాస్ / ఫెయిల్, ఐటిఐ పాస్ / ఫెయిల్, ఇంటర్మీడియట్ పాస్ / ఫెయిల్ అయిన వారు అర్హులని తెలిపారు. ప్రతి విద్యార్థికి శిక్షణాకాలం నందు మధ్యాహ్న భోజనం ఉచితముగా అందించడం జరుగుతుందన్నారు. ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తయిన తదనంతరం ప్రతి విద్యార్థికి ఉచితముగా టూల్ కిట్ , సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది. శిక్షణానంతరం ప్రతి విద్యార్థికి 100% వివిధ సంస్థల యందు ఉద్యోగ/ఉపాధి అవకాశములు కల్పించబడును. శిక్షణ కేంద్రం చిరునామాలి ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్‌డిట స్టేడియం ఎదురుగా, అనంతపురము. ఈ నెల 20 వ తేదీ నుంచి కొత్త బ్యాచ్ ప్రారంభమవుతుందని తెలిపారు. మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 93905 05952, 77807 52418 కావున నిరుద్యోగ యువకులు ఈ శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకొని ఉపాధి అవకాశములు పొందవలసినదిగా కోరడమైనది.

## బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడిగా బి.రవికుమార్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షులుగా బి.రవికుమర్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు సాకే బాలపెద్దన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రవికుమార్ మాట్లాడు తూ భారత రాజ్యంగ హక్కులను కాపాడటా నికి ప్రజలను చైతన్య పరుస్తూ సామాజిక స్పృహతో పనిచేస్తానని తెలిపారు. బాలల సంరక్షణ, హక్కుల పరిరక్షణే ధ్యేయంగా సంస్థ దశ, దిశ, లక్ష్యాలను ముందుకు తీసుకెళుతానని ఆయన తెలిపారు.

# ప్రజల కళ్లలో కన్నీరు కాదు.. ధైర్యం చూడాలి

**- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్**
**-దివ్యాంగ దంపతులకు ద్విచక్ర వాహనం, బ్యాంకు రుణం అందజేసిన మంత్రి**



**ధర్మవరం మేజర్ న్యూస్** ప్రజల కళ్ళల్లో కన్నీరు తుడిచి ధైర్యం నింపడానికి తాను వచ్చానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం కు చెందిన దివ్యాంగ దంపతులు నారాయణస్వామి , లక్ష్మి లకు త్రిచక్ర వాహనం గత ప్రభుత్వంలో ఇవ్వలేదని సామాజిక మాధ్యమాల్లో వీడియో ద్వారా వారు ఆవేదన చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్య కుమార్ యాదవ్ ధర్మవరం వచ్చిన వెంటనే ఆ దంపతులను కలిసి ధైర్యం నింపారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా దివ్యాంగుడు నారాయణస్వామికి ద్విచక్ర వాహనం అందజేయడంతో పాటు, అతడి భార్య లక్ష్మికి బ్యాంకు ద్వారా రూ. 50 వేలు ముద్ర రుణాన్ని మంజూరు చేయించారు.

ఈ సందర్భంగా దివ్యంగా దంపతులు సత్య కుమార్ ఎదుట త్రిచక్ర వాహన మంజూరు కోసం గతంలో తాము పడ్డ కష్టాలను చెప్పుకుని కన్నీరు పెట్టుకున్నారు. తాము గత ఐదు సంవత్సరాలుగా వాహనం కావాలని ప్రజా ప్రతినిధులు అధికారుల చుట్టూ ఎన్నోసార్లు తిరిగామని అయినా తమ కష్టాలు ఎవరూ వినలేదన్నారు. సత్య కుమార్ యాదవ్ గారు తాము అడగకనే తమ సమస్యను గుర్తించి త్రిచక్ర వాహనం ఉచితంగా అందజేయడమే కాకుండా బ్యాంకు రుణం కూడా ఇప్పించడం సంతోషకరమన్నారు. ఎన్నికల్లో ధర్మవరం ప్రజలు సత్య కుమార్ యాదవ్ గారిని గెలిపించి మంచి నిర్ణయం తీసుకున్నారని, మంత్రి అయిన వెంటనే ఆయన తమ సమస్యను తీర్చారని, ఇకమీదట ధర్మవరంలో అందరి సమస్యలు తీర్చి ప్రజల కష్టాలు తీర్చుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ధర్మవరం ప్రతినిధులు సంధా రాఘవ , బాబు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మను కలసిన మల్లాపల్లి పంచాయతీ టిడిపి శ్రేణులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు హ్యాండ్ లూమ్, టెక్స్ టైల్ శాఖామంత్రి పెనుకొండ శాసన సభ్యురాలు ఎస్ సవితమ్మను విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో గోరంట్ల మండలంలోని మల్లాపల్లి పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలసి, ఆమెకు పుష్ప గుచ్ఛలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిపదవి సవిత్రమ్మకు దక్కడం నియోజకవర్గం ప్రజల అదృష్టం అని పెనుగొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదములు అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించారని, పెనుకొండ, సోమందేపల్లి తదితర పట్టణాలలో అన్నదాన శిబిరాలు అన్న క్యాంటీన్ నిర్వహించి పేద ప్రజలకు నిత్యం అన్నం పెట్టారన్నారు. కరోనా సమయంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ టిడిపి కార్యదర్శి దేవా నరసింహప్ప, మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ బాషా,కలగేరి గంగిరెడ్డి, నరసారం ప్రభాకర్ రామాంజనేయరెడ్డి, అశ్వర్థప్ప, ఏఎస్. అల్తాఫ్, రిజ్వాన్, హెూటల్ చాంద్ బాషా, డి. నాగేంద్ర, గంగిరెడ్డి, మందలపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మవరం ప్రజల రుణం తీర్చుకుని తీరుతా!!

**-మీరు చూపిన అబిమానంతో నా జన్మతరించింది**
**-మాటిచ్చిన ప్రకారంగుర్రాలకోటను కూల్చుతా**
**-మంత్రిసత్యకుమార్‌యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** మన రాజ్యాంగ కర్త అంబేద్కర్ విగ్రహంవద్ద ఉండి చెబుతున్నాధర్మవరం ప్రజల రుణం తీర్చుకుని తీరుతానని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సత్యకుమార్యాదవ్ మంత్రి పదవి చేపట్టిన తరువాత మొదటి సారిగా మంగళవారం ధర్మవరం విచ్చేశారు. ఈ సందర్భంగా వేలాదిమంది ఎన్డీఏ కూటమి అబిమానులు ప్రదానంగా టీడీపీ నాయకులు,కార్యకర్తలు వేలాది మంది తరలివచ్చి మంత్రికి సాదర స్వాగతంపలికారు. 11-45 గంటలకు ధర్మవరం నియోజకవర్గంలోకి ఆడుగుపెట్టిన ఆయన పర్యటన రాత్రి 9గంటలకు ముగిసింది. అడుగడుగునా అబిమానుల నీరాజనాలమధ్య ర్యాలీ సాగిం ది. మంత్రివెంట పరిటాలశ్రీరామ్, చిలకం మధుసూదన్రెడ్డి వెన్నంటే ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మీరు తనపై చూపిన ఆదరాబిమానులకు ఏమిచ్చి రుణం తీర్చుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందంటే మీ అబిమానం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. మీ అందరికి అందుబాటులో ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ మీ సేవకుడిగా ఉండటమే నా మొదటి కర బివ్యమన్నారు. ఈ రోజు నాకు పలికిన స్వాగతం చూస్తుంటే అక్టోబరులో రావాల్సిన దీ పావళి ఆరునెలలముందె వచ్చినట్టు ఉందన్నారు. మీ ఆదరాబిమానాలు తగ్గట్టు ప్రతి ఇంటికి వస్తా



మీ సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సోదరుడు పరిటాలశ్రీరామ్ మరోసోదరుడు చిలకం మధు సూదన్రెడ్డిలు ముందుండి నిలబడటం మీ అందరి ఆశీర్వాదం పలితంగా మం త్రిగా నేను మీ ముందుకు వచ్చానన్నారు. మీ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే కాకుండా అబివృద్ధిపరంగా ధర్మవరాన్ని మొదటి ప్రాధాన్యతను తీసుకువచ్చి ఆ తరువాత రాష్ట్రాభివృద్ధికోసం పనిచేస్తానన్నారు. అబివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేయడంతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించి ధర్మవరంలో శాంతిని నెలకొల్పుతానన్నారు.మీ అందరు నన్ను ఈ గడ్డమీద నిలబెట్టారు నా గుండెల్లో పెట్టుకుని మిమ్మలను కాపాడుకుంటానన్నారు. ధర్మవరంలో చేనేతలు 16,500మెజారిటీ ఇచ్చారని మీ రుణం ఎలా తీర్చుకోనని మీకు సేవచేయడమే పరమావదిగా పెట్టుకుంటానన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరాచకాలు, దోపిడీ, దౌర్జన్యాలు, అహంకారం వల్లనే ఓటమికి దారితీయగా వాటిని కప్పిపుచ్చుకోవడానికి ఈవీఎంలపై నిందలు వేస్తున్నారన్నారు. నీ గుర్రాలకోటను కూల్చి నీ అహంకారాన్ని పాతాళానికి తొక్కేస్తామన్నారు. ఆనంతరంపరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.... ధర్మవరంప్రజలు సున్నిత మనస్థత్వంకలవారని వారిని ఎవరు ఇబ్బందులు పెట్టిన ఓటుతో గుణపాఠం చెప్పేనైజం వారిదన్నారు. అహంకారులకు దౌర్జన్యపరులకు ఎప్పుడు ఇక్కడ స్థానం ఉండదనిచెప్పడానికి నిదర్శనం సార్వత్రికఎన్నికలే కారణమన్నారు. మంత్రి సత్యకుమార్యాదవ్ సహకారంతోధర్మవరంలో శాంతిని నెలకొల్పడమే కాకుండా చేనేతలకు అన్నివిధాల అండదండలు అందిసా బిమని ఆయన హామీ ఇచ్చారు.

# అక్షర యోధునికి ఘన నివాళి



**తాడిమర్రి మేజర్ న్యూస్:** ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని జీవించిన గొప్ప మహానుభావుడు రామోజీరావు మృతి తీరని లోటు అని నిడిగల్లు సర్పంచ్ భూషణ్ పేర్కొన్నారు. ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశ్రామికవేత్త గొప్ప జ్ఞాని అయినటువంటి రామోజీరావు మృతి భారత జాతికి తీరని లోటు అని ఆయన ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడిన గొప్ప మహానుభావుడని కొనియాడారు.

# మంత్రి సవితమ్మను కలిసిన గోరంట్ల తెదేపా నాయకులు





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని పలు పంచాయతీలకు చెందిన తేదేపా నాయకులు బిసి సంక్షేమ చేనేత హ్యాండ్‌లూమ్స్ మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణమ్మ, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, బూదిలి దళిత యువ నాయకుడు లక్ష్మీపతి, గౌనివారిపల్లి మాజీ సర్పంచ్ తిరుపాల్, రంగనాయకులు, బూదిలి విక్రమ్‌తో పాటు పలువురు నాయకులు ఆమె నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పాగుచ్ఛాలు, శాలువాలతో ఆమెను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సవితమ్మకు మంత్రి పదవి రావడం పెనుకొండ నియోజకవర్గ ప్రజల అదృష్టమని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. భవిష్యత్తును మరిన్ని పదవులు ఆమె అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# పేదలకు దుస్తులు పంపిణీ



**తాడిమర్రి,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని దాడితోట గ్రామంలో తెదేపా నాయకులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. తేదేపై భాజేప జనసేన కూటమి అఖండ మెజార్టీతో గెలిచి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలని తెదేపా నాయకులు సంకల్పించారు. అది జరగడంతో గ్రామంలో 300 మంది పేదలకు దుస్తులను ఉచితంగా వితరణ చేశారు అనంతరం నిర్వాహకులు జొన్న గడ్డల వెంకటనాయుడు, వెంకటరమణ, రాఘవేంద్ర, చంద్రమోహన్ నాయుడు, విజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ పేద ప్రజలు ఎంత ఇబ్బందులకు పడుతున్నారని అందుకు వారికోసం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు.

# బాల కార్మికులను పనిలోకి తీసుకుంటే కఠిన చర్యలు

**- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అధికారులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలో తనిఖీలు చేయడం జరిగింది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తున్నామని పిల్లలను ఏ దుకాణం యజమాని అయినా పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం గోరంట్ల పట్టణంలోని వివిధ మెకానిక్ షాపులు, దుకాణాలు, హెూటళ్లలో కార్మిక అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సిడబ్ల్యుసి ఐసిడిఎస్ పోలీస్ శాఖ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఏ దుకాణం యజమాని అయిన పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు రమణారెడ్డి, సత్యనారాయణ, రెడ్స్ సంస్థ ప్రతినిధులు శోభ, రవీంద్ర, గంగరాజు, సిడబ్ల్యుసి అధికారిని లక్ష్మి, ప్రసన్న, కానిస్టేబుల్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



# సజావుగా సంత వేలం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సచివాలయంలో సర్పంచ్ గోవింద్ అధ్య క్షతన మంగళవారం ఓడిసి సంత వేలం పాట నిర్వహించారు. ఇందులో సంతకు సంబంధించి, బాబాసా హెపల్లికి చెందిన రామాంజనేయులు రూ.2,04,000 లకు వేలంపాటలో దక్కించు కున్నారు. అదేవిధంగా లోడు, అన్లోడ్ సంబం ధించి ఓడిసి కి చెందిన మహబూబ్ బాషా రూ.84 వేలకు వేలం పాటలో సొంతం చేసుకున్నారు. సంత వేలము ద్వారా వచ్చిన నిధులను పంచాయతీ అభివృ ద్ధికి ఉపయోగిస్తామని, సర్పంచ్ గోవిందు, ఈ ఓ ఆర్ డి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రామలిం గారెడ్డి, లు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, షబ్బీర్, చంద్రశేఖర్,' రామ్ శెట్టి, బాబా, లక్ష్మీనారాయణ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం – మాజీ మంత్రి పల్లె



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజ కవర్గంలోని తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటా మని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.నల్లమాడ మండలం ఎర్రవంక పల్లికి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా మరణిం చిన చంద్రహస్, జయరాం కుటుంబాలను మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి పల్లె రఘు నాథ్ రెడ్డి పరామర్శించారు. ఆర్థిక సాయం అందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వీరితో పాటు పలువురు కార్యకర్తలను పలక రించి వారి యోగక్షేమా లు అడిగి తెలుసుకు న్నారు. నియోజకవ ర్గంలోనే కాకుండా అన్ని స్థాయిలలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు ఉన్నారు. ఎర్రవంకపల్లి గ్రామానికి చెందిన తెలుగు యువ త నాయకులు శివ ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రెడ్డిపల్లి వారపు సంతవేలం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించే వారపు సంత ఈనెల 20న స్థానిక పంచాయతీ సచివాలయం కార్యాలయంలో సర్పంచ్ ప్రసాద్ అధ్యక్షతన వేలంపాట నిర్వహించినట్లు గ్రామ కార్యదర్శి సూర్యచంద్ర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రోత్సాహకులైన సంత నిర్వాహకులు ఈ వేలం పాటలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఉదయం 11.00 వారపు సంత వేలం ప్రారంభించి నట్లు తెలిపారు. కావున ఔత్సాహికులు వేలంపాటలో పాల్గొన వలసిందిగా కోరారు. వేలంపాటలో పాల్గొనె ఔత్సాహకులు 10,000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలు పాల్గొన వచ్చున్నారు. మరిన్ని వివరాల కోసం స్థానిక పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# దహనక్రియల ఖర్చు పెంపు పట్ల హర్షం

కదిరి, మేజర్ న్యూస్ : 2019 డిసెంబర్ 31 కి ముందు ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగిగా వయోరీత్యా,వైద్య,వాలంటరీ కారణాల రీత్యా పదవీ విరమణ చేసి, 2022 జనవరి 1 తదుపరి చనిపోయిన ఉద్యోగుల బాదిత నామినీ కుటుంబాలకు రూ.25000 వేలు ఇవ్వాలని సంస్థ మేనేజింగ్ డైరెక్టరు ద్వారకా తిరుమల రావు మంగళవారం ఉత్తర్వులు ఇవ్వడము పట్ల నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియే షన్ నాయకులు హరిమోహన్, బైరిశెట్టి, ఎన్.వి.రమణ లు, రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు జి.గోపాల క్రిష్ణ, బాష, దేశాయి సురేంద్రరె డ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఒకవేళ ఇది వరకే రూ.15000 వేలు ఇచ్చి ఉంటే మరో రూ.10,000 లను వెంటనే ఆర్టీసీ ఫండ్స్ నుండి ఇవ్వాలని జి.వో నెంబరు: 6 ద్వారా పేర్కొన్నట్లు తెలిపారు. రిటైర్డు ఉద్యోగులకు ఊరట కల్పించే ఉత్త ర్వులు రావడము పట్ల అసోషియేషన్ నాయ కులు ఆర్టీసీ ఎండి కి ధన్యవాదములు తెలిపారు.

# గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న కొండ్రవారిపల్లి దేశం నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం లోని కొండ్రవారిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గంగ మ్మ తల్లి అమ్మవారికి పూలమాలలు వేసి, జ్యోతులు బోనాలు మోసి గంగమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని, పుట్టపర్తి ఎమ్మెల్యేగా పల్లె సింధూర రెడ్డి గెలవడంతో మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు. పుట్టపర్తి టిడిపి ఇన్చార్జ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అష్టైశ్వర్యాలు, దీర్ఘాయుష్షు తో ఆరో గ్యంగా ఉండాలని గంగమ్మ తల్లిని మొక్కుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, ఎం వెంకటరామిరెడ్డి, ఎన్ రంగరాజు. ఎన్ కిష్టప్ప, ఎన్ నాగేష్, కె నరసింహులు, పి శ్రీనివాసులు, ఎన్ చంద్ర, ఎన్ గంగులప్ప, కె కిషోర్ ,పి వరదప్ప, కేబి మంజునాథరెడ్డి, డి. హనుమంత్ రెడ్డి , అంగడి శ్రీరాములు, బుట్టి మోహన్ నాయుడు, డి.రామప్ప, బి. నారాయణస్వామి, జి దామోదర్, కె కేశప్ప, శ్రీరాములు, బి జయ రాము,సూర్యనారాయణ, కె ఆదర్శ్ , ఎన్ అశోక్ , ఎన్ గణేష్ . ఓయ్ మోపిరెడ్డి,కె సుధాకర్, వెంకట స్వామి, కొండ్ర వారి పల్లి గ్రామ తెలు గుదేశం పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

# హరిత నేస్తం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

## – సీనియర్ పాత్రికేయులను సన్మానించిన రాయసం హరి ప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వేమన బాలుర ఉన్నత పాఠ శాల ఆవరణలో మంగ ళవారం హరిత నేస్తం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాయసం హరిప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లియాఖత్ అలీ అధ్య క్షతన నిర్వహిం చారు. సమావేశం నిర్వహించి తదుపరి జర్నలిస్టు లకు సీనియర్ జర్న లిస్టులకు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం భాస్కర్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఆత్మా రెడ్డి, పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కదిరి తాలూ కా అసోసి యే షన్ అధ్యక్షులు ఫకృద్దీన్, బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత శివశంకర్, సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, హైదరాబాద్ కె.ఆర్. బాలాజీ, ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. అసిస్టెంట్ మేనేజర్ మోక హరి మోహన్ పాల్గొన్నారు. హరిత నేస్తం నిర్వా హకులు హరిప్రసాద్ మాట్లాడుతూ వృత్తి రీత్యా అడవిలో వేలా ది మొక్కలు నాటు తుం టాము.. కాని పట్టణ ప్రాంతాల్లో కూడా చెట్లపై అవగా హన పెంచుతూ, ప్రజలను భాగస్వాము లను చేయాలనే తలంపుతో ఈ హరిత నేస్తం స్థాపించడమై నదని తెలిపారు. రోడ్డు వెడల్పు చేయుట లోను, ఫ్యాక్టరీలు స్థాపించుట లోను, తదితర కారణాలచే ఎన్నో చెట్లను తప్పని పరిస్థితుల్లో తొలగి స్తున్నారు. తిరిగి వాటి స్థానంలో మొక్కలు నాటే బాధ్యత అందరి పైనా ఉన్నదని, దీనిని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకో వాలని కోరారు. సమావేశ తదనంతరం ఆవరణలో మొక్కలు నాటడమైనది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవం




కదిరి, మేజర్ న్యూస్ : కదిరి సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో మంగళవారం పట్టణం లోని జోకుపాలెం లోని మేర్జింగ్ అంగన్వాడి కేంద్రం నందు గ్రాడ్యు యేషన్ దినోత్సవాన్ని సూపర్వైజర్ మమత అధ్యక్షతన నిర్వహిం చారు. మేర్జింగ్ అంగ న్వాడి కేంద్రం పరిధిలో ఐదు మంది చిన్నారు లకు గ్రాడ్యుయేషన్ పట్టాను అందజేసినట్లు సూపర్వైజర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు విద్యను బోధించి, ఈ సంవత్సరాలు పిల్లలకు ఈ పట్టాను అందజేసి పాఠశాలల్లో చేర్పించడం జరుగు తుందని తెలియజే శారు. సూపర్వైజర్ మమత మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి మెర్జింగ్ కేంద్రంలో చిన్నారుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా మరింతగా విద్యను చిన్నారులకు అందిస్తామని, పాఠశాల వెళ్లే విద్యార్థులకు విద్య ఎంతో ఉపయోగంగా ఉంటుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరమ్మ, అంగన్వాడీ కార్యకర్త లు ఉష ,ఇందిరమ్మ, విమల , సిబ్బంది పిల్లల తల్లులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పట్టణంలో నడుపుతున్న ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ ఐ మధు హెచ్చరించారు. మంగళవారం ఆటో డ్రైవర్లకు పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం ఆటో డ్రైవర్లు గణేష్ గేట్ వద్ద ఆటోలను అడ్డంగా నిలిపి ప్రయాణికులకు, సత్యసాయి భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఆటోలకు కేటాయించిన నిర్ణీత స్థలంలోనే ఆటోలు నిలుపుకోవాలన్నారు. మద్యం సేవించి ఆటోలు నడపడం, వేగంగా నడపడం, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఇతరులకు ఇబ్బందులు కలిగించకూడద న్నారు. నిబంధనలు పాటించకుంటే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్ సమర్పించాలి : కలెక్టర్ అరుణ్‌బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్: పార్ల మెంట్,అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు వివిధ పార్టీల అభ్యర్థులు మరియు ఏజెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, స్టాటిస్టిక్స్ మానిటరింగ్ కమిటీ అధికారి బాలాజీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చివరి అడుగు ఉందని ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి ఒక్క అభ్యర్థి యొక్క వ్యయ ఖర్చుకు సంబంధించి తుది అకౌంట్స్ వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈనెల చివరి వారంలో వ్యయ పరిశీలకులు వస్తారని, పార్లమెంట్ అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన ముగ్గురు పరిశీలకులు రావడం జరుగుతుందన్నారు.వారం రోజులు ఇక్కడ ఉంటారని వారు అభ్యర్థుల అకౌంట్స్ పరిశీలిస్తారన్నారు. అభ్యర్థులు అకౌంట్స్ పరిశీలన పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యయ అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎన్నికలలో అధికారుల పనితీరు స్ఫూర్తిదాయకం...

శ్రీ సత్యసాయి జిల్లాలోని అధికారుల, సిబ్బంది సహకారంతో జిల్లా సార్వత్రిక ఎన్నికలు విజయవంతం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు కృషిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో విద్య, వైద్యం, ఆరోగ్యానికే ప్రాధాన్యత

- సమస్త మానవాళికి క్యాన్సర్ వ్యాధి ఇబ్బంది పెడుతోంది
- క్యాన్సర్ స్క్రీనింగ్ ట్రైనింగ్ శిక్షణలో కదిరి ఎమ్మెల్యే కందికుంట




కదిరి, మేజర్ న్యూస్ : సమాజంలో విద్య వైద్యం ఆరోగ్యం చాలా ప్రాధాన్యత ఉందని, ప్రభుత్వాలు సైతం చిత్తశుద్ధితో ప్రజల ఆరోగ్యం పట్ల అనేక కార్యక్రమాలు చేపడు తుంటాయని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొ న్నారు. మంగళవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి నందు కదిరి డివిజన్ పరిధిలోని మెడికల్ ఆఫీసర్లకు, సిహెచ్ లకు ఐదు రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజర య్యా రు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మన బిడ్డలు మన సమాజం బాగుం డాలని లక్ష్యం తో పనిచేయాలని సూ చించారు. గతంలో ప్లేగు వ్యాధి ,పోలియో వీటిపై పోరాడి వ్యాక్సి న్ కనుక్కోవడం జరిగిందని తెలిపారు. అలాగే కరోనా వ్యాధి వస్తే వ్యాక్సిన్ సైతం కనుగొని అరికట్టడం జరిగిందన్నారు. సమస్త మానవాళికి ఇబ్బంది పెట్టే దిగా క్యాన్సర్ వ్యాధి ఉందని, వ్యాధిని గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ఒక్కో బ్యాచ్ కు మూడు రోజులు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్అండ్ హెచ్ఓ డాక్టర్ బాబా ఫక్రుద్దీ న్, టిఓటి డాక్టర్ అలేఖ్య, ఇతర వైద్యాధికారులు సిబ్బం ది పాల్గొన్నారు .

## ఎంపీ అంబిక, ఎమ్మెల్యే దగ్గుపాటిలను సన్మానించిన జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురము అర్బన్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన దగ్గుపాటి ప్రసాద్ ను అనంతపురము జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్





నియోజకవర్గం ఇన్చార్జ్ టి.సి.వరుణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. దగ్గుపాటి స్వగృహంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి వెంకటప్రసాద్ మాట్లాడుతూ... టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడంతో ఘనవిజయం సాధించామన్నారు. ఎమ్మెల్యే దగ్గుబాటి విజయం పట్ల జనసేన అధ్యక్షులు టి.సి.వరుణ్ హర్షం వ్యక్తం చేస్తూ.. అనంత అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు. అనంతరం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మి నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. అనంతపురం పార్లమెంట్ పరిధిలో తన విజయానికి సహకరించిన జనసేన నాయకులు, వీర మహిళలకు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపా ధనంజయ్, ఇండ్ల కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షులు సదానందం, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు హుస్సేన్, నగర కార్యదర్శులు కుమ్మరి మురళి మరియు నాయకులు ఎంసీ బాలన్న (అడ్వకేట్) విజయ్ రాయల్, ప్రసాద్, వెంకట సాయి, గోవర్ధన్, హరికృష్ణ, నౌషాద్, వంశీ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబును కలసిన టిడిపి నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబును మంగళవారం ఆయన నివాసంలో కంబదూరు మండలం మేలుకుంట గ్రామ టిడిపి నాయకులు వెంటనారాయణ, తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. భారీ మెజారిటితో విజయం సాధించిన ఎమ్మెల్యేకు వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేలుకుంట గ్రామం అభివృద్ధి, సమస్యలపై ఎమ్మెల్యేతో మాట్లాడారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నే కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు



## ఆర్థికశాఖ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లాకు చెందిన పయ్యావుల కేశవ్‌ను మంగళవారం ఉరవకొండ మండలంలో కౌకుంట్ల గ్రామంలోన ఆయన నివాసంలో పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందచేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల రవి కుమార్, మురళి, పాండు, నజీర్, షంబోజి రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శోత్రియం రైతులకు విత్తన పంపిణీ..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని తంగేడుగుం ట పంచాయతీ లో సో త్రియ భూముల పత్రాలు ఉన్న ప్రతి ఒక్క రైతుకు విత్తన వేరుశనగ కాయలు పంపిణీ కార్యక్రమం నేడు పుట్టపర్తి ఎమ్మెల్యే, పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిల చేతుల మీదుగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని మండల కన్వీనర్ జయచంద్ర తెలిపారు.
పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత మొట్టమొదటి అధికారిక కార్యక్రమమని మండలం నందు గల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రతి ఒక్కరూ పాల్గొనా లని మండల కన్వీనర్ కోరారు.

### చిన్నతనం నుంచే సేవ పట్ల అవగాహన

## కలిగించాల్సిన బాధ్యత తల్లితండ్రులదే..

### మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి శ్రీదేవి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : చిన్నతనం నుండే పిల్లలకు సేవ పట్ల, సమాజం పై అవగాహనా కల్పించాల్సిన భాధ్యత తల్లితండ్రులాదే అని ప్రతి వ్యక్తి కి తల్లి మొదటి గురువు అని వారికీ పురాణాలు, మహాత్ములు,సేవ పట్ల అవగాహనా కల్పించి నప్పుడే వారు ఉత్తమ పౌరులగా పెరిగి దేశం కోసం, సమాజం కోసం జీవించేకి అవకాశం కలుగుతుందని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ దేవి అన్నారు. ఈ దినం బాల సదన్ లోని నవజాత శిశువులకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగుళూరు జైన్ జూనియర్ కాలేజీ లో చదువుతున్న స్నేహన్స్ జన్మదినం సందర్భంగా తన పాకెట్ మనీ తో పిల్లలకు స్వెట్టేర్, స్లీపింగ్ మాట్స్ ను మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి శ్రీ దేవి కు అందచేసమని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో శిశుగృహ మేనేజర్ దీప్తి, లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ లక్ష్మి నారాయణ, సాయి ట్రస్ట్ సభ్యులు స్నేహన్స్ తల్లి దీప, నారాయణ నాయక్, రాఘవేంద్ర, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాలలో ఫేర్‌వెల్ వేడుకలు




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆలమూరులో ఉన్న శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించిన ఫేర్వెల్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. పివికేకే కరస్పాండెంట్, విద్యాసంస్థల కార్యదర్శి పల్లె రఘునాథ్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తమ విద్యార్థులందరూ జీవితాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అభిలాషిస్తూ.. రైతులకు ఉపయోగపడే విధంగా సేవలు అందించాలని కోరారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులలో కొత్త వంగడాలు పరికరాల గురించి అవగాహన తీసుకురావాలని సూచించారు. రైతాంగ ఎదుగుదల మన లక్ష్యంగా ఉండాలని ఉద్బోధించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సహదేవ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ విద్యార్థులకు చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొని రైతాంగానికి మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పివికేకే నిర్వహణ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ నారాయణరెడ్డి, ఆచార్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రామస్వామి, విద్యార్థి వ్యవహారాల ఇన్చార్జి డాక్టర్ కొండారెడ్డి, పరిపాలన అధికారి ముత్యాలప్ప, కళాశాల బోధన బోధ నేతర సిబ్బంది విద్యార్థిని పాల్గొన్నారు.

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు అభినందనలు తెలిపిన విశాలాక్షి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ కు, మాజీ జెడ్పిటిసి గాండ్ల విశాలాక్షి మంగళవారం ఎంపీ నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాండ్ల విశాలాక్షి మాట్లాడు తూ... అనంత జిల్లా అభివృద్ధికి, పరిశ్రమల స్థాపనకు కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి,అనంతపురం జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఎంపీ ని ఆమె కోరారు.

## ప్రభుత్వ విద్యా పథకాల మార్పు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గత రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ఐదు పథకాల పేర్లను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేసింది. ఈ మేరకు సాంఘిక సంక్షేమ రాష్ట్ర సెక్రెటరీ కె హర్షవర్ధన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు జెడి మధుసూదన్ రావు తెలిపారు. గతంలో ఉన్న జగనన్న విద్యా దీవెన పథకాన్ని పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, జగనన్న వసతి దీవెన పథకాన్ని పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ పథకంగా మార్చినట్లు తెలిపారు. జగనన్న విదేశీ విద్య దీవెన పథకాన్ని అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంగా మార్చారని తెలిపారు. వైయస్సార్ కళ్యాణమస్తు పథకాన్ని చంద్రన్న పెళ్లి కానుక, వైఎస్ఆర్ విద్యోన్నతి పథకాన్ని ఎన్టీఆర్ విద్యోన్నతిగా, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకాన్ని ఇన్సెంటివ్స్ ఫర్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ పథకం గా మార్చినట్లు ఆయన తెలిపారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడికి ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

- పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా పనిచేస్తుంది
- అధినేత ఆశయాలకు అనుగుణంగా పార్టీ ముందుకు వెళ్తుంది.. దగ్గుపాటి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పల్లా శ్రీనివాసరావు యాదవ్ కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత.. పార్టీ మరింత బలంగా పనిచేయాల్సి ఉంటుందని ఇలాంటి సందర్భంలో సమర్థులైన పల్లా శ్రీనివాసరావు యాదవ్ కి అధినేత బాధ్యతలు అప్పజెప్పారన్నారు. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన అచ్చెన్నాయుడు.. కష్టకాలంలో కూడా సమర్థవంతంగా పార్టీని ముందుకు తీసుకెళ్లారన్నారు. ఇప్పుడు ఆయన మంత్రి అయిన నేపథ్యంలో ఈ బాధ్యతలను అధినేత



చంద్రబాబు నాయుడు గాజువాక ఎమ్మెల్యే శ్రీనివాసరావుకి అప్పజెప్పారన్నారు. గతంలో విశాఖపట్నం పార్లమెంటు పార్టీ అధ్యక్షునిగా సమర్థవంతంగా పనిచేసిన పల్లా శ్రీనివా సరావు నూతన బాధ్యతలను విజయవం తంగా నిర్వహిస్తారన్నా నమ్మకం టీడీపి నాయకులకు ఉందన్నారు. ఆయన నాయకత్వంలో తామంతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు.

## ప్రత్యేక అలంకరణతో ముత్యాలమ్మవ్వ



గార్లదిన్నె మేజర్ న్యూస్ :గుంతకల్ జి. కొట్టాల గ్రామంలోని ముత్యాలమ్మపేటలో కొలువుదీరిన ముత్యాలమ్మవ్వ అమ్మవారి ఆలయంలో మంగళవారం అమ్మవారిని భక్తులు ప్రత్యేకంగా పూలతో సుందరంగా అలంకరిం చారు. ఆలయ పరిసరాలు కూడా పూలతో అలంకరించడం తో చూపరులను కనువిందు చేసింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానపూజారి ముత్యాల గంగరాజు స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి మంగళ హారతి, నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేసిమొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయంలో పూజలు చేయాల్సిన భక్తులు ఆలయ ప్రధాన పూజారిగంగరాజు స్వామిని సంప్రదించవచ్చు.

## జేఎన్టీయూలో ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ ఉద్యోగులకు న్యాయం చేయండి

### - ఉపకులపతికి ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర వినతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో గత వైసిపి ప్రభుత్వం లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగులపై వేధింపులు అనేక కుట్రలు జరిగాయని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్ రామచంద్ర అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన మంగళవారం ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ... గత ప్రభుత్వ కాలంలో ఎండి నాగభూషణం ఉద్యోగాన్ని అకారణంగా అక్రమంగా తొలగించారని, డివిజనల్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న డి ఈ ఒక బీసీ ఉద్యోగి శివలింగరావును ఎస్సీ సామాజి వర్గానికి చెందిన శ్యాంబాబును రూల్స్ వ్యతిరేకంగా డీమోషన్ చేశారన్నారు. ఎస్సీ ఎస్టీలు చెందిన ఉద్యోగులు సాకే నాగప్ప జి లింగప్ప ఉద్యోగులను రూల్స్ వ్యతిరేకంగా ఒకరిని పులివెందుల క్యాంపస్ కు ఇంకొకరిని పులివెందుల క్యాంపస్ బదిలీ చేసి వారిని మానసిక శోభకు గురి చేశారు. కావున వారిని తిరిగి జేఎన్టీయూ మెయిన్ క్యాంపస్ లోకి బదిలీ చేయాలని కోరారు.

విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఈ డిమాండ్ల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర రాయలసీమ అధ్యక్షుడు ఎండి నాగభూషణ నీలం శివలింగరావు జేఎన్టీయూ అధ్యక్షులు సాకే బి బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం తొలగింపు

- నూతన స్తంభం ఏర్పాటు
-హర్షం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు

**హిందూపూర్ మేజర్ న్యూస్:-** మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డు బోయపేటలో గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన7-34 నెంబర్ గల ఐరన్ విద్యుత్ స్తంభం శిథిలావస్థకు చేరుకొని ప్రమాదం సంభవిస్తుండే విధంగా ఉండడంతో ఆ ప్రాంత ప్రజలు బిగ్గుబిక్కుమంటూ కాలం గడుపుతుండేవారు,,గత కొన్ని సంవత్సరాల క్రితం నివాస ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఐరన్ విద్యుత్ స్తంభం తుప్పు పట్టి ఓవైపుకు వాలినట్లు ఉండడంతోపాటు వర్షం వచ్చిందంటే ఆ ప్రాంతంలో రాకపోక ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని ఈ సమస్య పరిష్కారం చేయాలని 18 వ వార్డు టిడిపి కౌన్సిలర్ సతీష్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు , ఇందుకు స్పందించిన కౌన్సిలర్ సతీష్ కుమార్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు స్థిలావస్థకు చేరుకున్న ఐరన్ విద్యుత్ స్తంభాన్ని పరిశీలించి వెంటనే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, మంగళవారం సాయంత్రం వర్షం వస్తున్నప్పటికీ వర్షంలోనే విద్యుత్ శాఖ అధికారులు శిథిలావస్థకు చేరుకున్న ఐరన్ విద్యుత్ స్తంభం తొలగించి వాటి స్థానంలో నూతన సిమెంట్ విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేస్తూ ప్రమాదం తప్పించారు,దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ , కౌన్సిలర్ సతీష్ కుమార్ ,విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ,గతంలో పలుమార్లు విద్యుత్ స్తంభం స్థితిల



వస్థకు చేరుకుందని అధికారులకు ,వైసీపీ నాయకులకు చెప్పినప్పటికీ తమ సమస్య ఏమాత్రం పట్టించుకోలేదని తెలిపారు, అదే టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మూడోసారి ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ గెలిచిన వెంటనే మా సమస్య పరిష్కారం చేయడం చాలా సంతోషమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు వార్డ్ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## గుత్తిలో న్యాయవాదుల సంబరాలు..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గుత్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ల్యాండ్ టైటిల్ యాక్ట్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేసిన సందర్భంగా కేక్ కోసి థాంక్యూ సీఎం. అని పండుగ చేసుకున్నారు. ఈ సమావేశం లో బార్ వైస్ ప్రెసిడెంట్ పిడి రత్నం, జనరల్ సెక్రటరీ నాగదని చంద్రశేఖర్, సెక్రటరీ నవీన్ సీనియర్ న్యాయవాదులు మనోహర్, రసూల్, సుబ్రహ్మణ్యం, చలపతి, సతీష్,నరసింహులు ఖామర్ బేగం,టీడీపీ లీగల్ సెల్ సభ్యులు ఫకృబాషా,పామిడి శీనా,పీ. ఓబులేసు, టీ. శీనా, ఆర్ఎస్. శీనా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్

### – శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల పక్రియను అనంతపురము జిల్లాలో కలెక్టర్ వినోద్‌కుమర్ జిల్లా యంత్రాంగంతో కలసి సమర్థవంతంగా నిర్వహించారని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటి సభ్యులు బీసీఆర్ దాస్, యల్లన్న, చిరంజీవి, ఇమామ్‌లు కొనియాడారు. మంగళవారం వారు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్‌ను ఆయన చాంబర్‌లో కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటి సభ్యులు మాట్లాడుతూ ఫ్యాక్షన్, కరవు నిలయమైన అనంతపురము జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించడమంటే కత్తిసాము లాంటిందన్నారు. అయితే ఎన్నికల ముందే బాధ్యతలు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినోద్ కుమర్ అధికారయంత్రాంగాన్ని ఎప్పటిప్పుడు అప్రమత్తం చేసి ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు, రిగ్గింగ్, రీ పోలింగ్ జరగకుండా ప్రశాం



తంగా నిర్వహించేలా ప్రత్యేక చొరవ చూపారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు, రాము, పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీకు సన్నద్ధమయ్యే నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ ఇవ్వాలి

### – సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్‌రావుకు దళిత సంఘాల విజ్ఞప్తి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం మెగా డిఎస్పీ నోటిఫికేషన్ విడుదల చేసిందని, నిరుద్యోగ యువతి,యువకులకు ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ తరగతులు, ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్‌రావుకు దళిత సంఘాల నాయకులు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వేల మంది ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువత సరైన శిక్షణ, మెటిరియల్ లేక ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. రాష్ట్రంలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినందున వెంటనే ప్రత్యేక ట్రైనర్లచే యువతి,యువకులకు ఎస్సీ స్టడీ సర్కిల్‌ల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కేపీ నారాయణస్వామి యు చిన్న పెద్దన్న మాదిగ, ఎస్సీ,ఎస్టీ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, రాయదుర్గం మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి నగేష్, మందల పకీరప్ప,దళిత సంఘం ఏకే మారుతి తరుణ్ కుమార్, ఎంఎస్ఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి శివ శంకర్ వరప్రసాద్, నగేష్ ,ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ,డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముకుందాపురం నాగరాజు, దళిత దళిత సేన రాష్ట్రఅధ్యక్షులు సిసి ఓబులేష్ పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు

### –రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం మేజర్ న్యూస్ : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం , వైద్య విద్య శాఖ మంత్రిగా సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గంలో మంత్రివర్యులు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. సాయంత్రం సమయంలో ధర్మవరం ఆర్అండ్‌బి అతిధి గృహమునందు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిమ్స్ తరహాలో మెరుగైన వైద్య సేవలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని, అందుకు అవసరమైన మౌలిక వసతులను మెరుగు పర్చడంతో పాటు సిబ్బందికూడా సమకూర్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. అత్యంత ప్రధాన మైన ఆరోగ్య రంగాన్ని గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ తో పాటు పలు కేంద్ర ప్రాయోజిక పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎటు వంటి వాటా ఇవ్వకుండా వచ్చిన నిధులను కూడా దారి మళ్లించడం జరిగిందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో కోర్టులు మొట్టికాయలు మొట్టి నా, కేంద్రం పెనాల్టీ వేసిని గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్య దోరణిలో వ్యవహరించిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కూడా నీరుగార్చే విధంగా అమలు పర్చారన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకా లను పరిగణలోకి తీసుకోకుండా అనుబంద ఆసుపత్రులను అభివృద్ధి పర్చకుండా, మౌలిక వసతలు కల్పించ కుండా తొందరపాటు చర్యగా



రాష్ట్రంలో వైద్య కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎంతో చిత్తశుద్ధి, జవాబుదారీతనంతో పనిచేసే ప్రభుత్వాలు వచ్చాయని, ప్రజల మనోభావాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రభుత్వాలు పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధి శక్తి వంచ లేకుండా కృషిచేస్తాయని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో అన్ని స్థాయిలోని అధికారులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రిగా ఒక బాధ్యత. ధర్మవరం నియోజకవర్గంలో పలు సమస్యలు నా దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈరోజు ధర్మవరం నందు ప్రజలు నాకు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ధర్మవరం ప్రజల సమస్యలను నా బుజస్కందాల్లో వేసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.